క్లుప్తంగా

విశ్వబ్రాహ్మణ సెల్ అసెంబ్లీ కన్వీనర్‌గా హరిప్రసాద్



సుభాష్‌నగర్ : ఓబీసీ మోర్చా విశ్వబ్రాహ్మణ సెల్ నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ కన్వీనర్‌గా గన్నారం హరిప్రసాద్ నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామియాదవ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, నాయకులు శీల శ్రీనివాస్, కోడూరు నాగరాజు, భరత్ భూషణ్, నారాయణ యాదవ్, గిరిబాబు, బద్దం కిషన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు అరికెల రాక

ఖలీల్‌వాడి(డిచ్‌పల్లి) : మాజీఎమ్మెల్సీ ఆరికెల నర్సారెడ్డి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి నిజామాబాద్ రూరల్‌కు బుధవారం వస్తుండడంతో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలకడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందల్వాయి టోల్‌ప్లాజా నుంచి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అరికెల రాజిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

ప్రొఫెసర్ లింబాద్రికి సన్మానం



సిరికొండ : రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్‌గా నియమితులైన రిక్క లింబాద్రిని ఆయన సొంత గ్రామమైన రావుట్ల గ్రామస్తులు మంగళవారం కలిశారు. హైదరాబాద్‌లో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, వీడీసీ చైర్మన్ రమేష్‌గౌడ్, సామేల్, రమేష్, భాస్కర్, ప్రసాద్, బాలయ్య, సాల్మన్ పాల్గొన్నారు.

30న మహాయజ్ఞం

నిజామాబాద్ సిటీ : జిల్లా కేంద్రంలో ఈనెల 30న సుదర్శన నారసింహ అష్టోత్తరశత(108) కుండాత్మక ఏకాహ్నిక మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు కందాకై నరసింహామూర్తి (నానిస్వామి) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని న్యాల్‌కల్‌రోడ్డులో గల రోటరీ ఫంక్షన్ హల్ రోటరీనగర్‌లో ఈ నెలా 30న ఉదయం 9 గంటల నుంచి మహాయజ్ఞం ఉంటుందన్నారు. యాగం అనంతరం భూ నీళాసమేత వేంకటేశ్వర స్వామి, లక్ష్మీ నారసింహస్వామి, సీతారామ కల్యాణం జరుగుతుందన్నారు.

రోడ్లపై కేజ్‌వీల్ ట్రాక్టర్లు నడపొద్దు



ధర్పల్లి : కేజ్‌వీల్ ట్రాక్టర్లు రోడ్డుపై నడపవద్దని, నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్సై దుర్గాప్రసాద్ హెచ్చరించారు. మండలంలోని రామడుగు గ్రామంలో ట్రాక్టర్ యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ట్రాక్టర్ ఇనుప చక్రాలకు కచ్చితంగా ఇనుప పట్టీలను బిగించుకోవాలని ట్రాక్టర్ యాజమానులకు సూచించారు.

ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలి

ఖలీల్‌వాడి : ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, అసంఘటిత రంగం కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని బహుజన లెఫ్ట్ పార్టీ–బీఎల్పీ జిల్లా కార్యాలయం వద్ద బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ బీఎల్‌టీయూ 4వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసి ఆయన మాట్లాడుతూ ఆయా కంపెనీల్లో కార్మికులు కనీస వేతనాల్లేకుండా పనిచేస్తున్నారన్నారు. బీఎల్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిగాద సిద్ధి రాములు, బీఎల్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మధు, ప్రధాన కార్యదర్శి రాజేందర్, యాదయ్య, గంగా శంకర్, హరీష్, మహిళా సంఘం అధ్యక్షులు గీతాంజలి పాల్గొన్నారు.

మండలానికి చేరిన కంటివెలుగు అద్దాలు

మోపాల్ : ముదక్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కంటి వెలుగు అద్దాలు మండలానికి చేరాయి. మంగళవారం నుంచి దూరం చూపు అద్దాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. ఇప్పటిదాకా 4,776 రీడింగ్ అద్దాలు అందజేశారు. దూరం చూపునకు సంబంధించి అద్దాలు 3,527 మందికి వచ్చాయి. ఇంకా 974 మందికి రావాల్సి ఉందని సంబంధిత వైద్యాధికారి ఆశిష్ తెలిపారు.

త్వరలో కొత్త భవనాల ప్రారంభోత్సవాలు

- మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా..
- నూతన మున్సిపల్ భవన్, మినీ ట్యాంక్ బండ్, వైకుంఠధామాల పనులు పూర్తి
- పరిశీలించిన ఎమ్మెల్యే బిగాల



నగరంలోని మున్సిపల్ కొత్త భవనంలో సౌకర్యాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

నిజామాబాద్ నాగారం : నగరంలో నూతనంగా నిర్మించిన ఐటీ హబ్, మున్సిపల్, మినీ ట్యాంక్‌బండ్, వైకుంఠధామాలు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా తెలిపారు. మంగళవారం నగరంలోని ఐటీ హబ్, నూతన మున్సిపల్ భవనం, మినీ ట్యాంక్ బండ్, దుబ్బ, అర్సపల్లి, వర్నిరోడ్‌లో నిర్మించిన పనులను ప్రత్యేకంగా ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పచ్చదనం విరజిల్లేలా ఆహ్లాదకరమైన వాతావరణంలో మినీట్యాంక్ బండ్ నిర్మాణం చేపట్టామన్నారు. ప్రజల సౌకర్యార్థం సమీకృత మార్కెట్–సరికొత్త డిజైన్లతో సకల సదుపాయాలతో మోడల్ మార్కెట్ నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్ కీర్తిని పెంచేలా కళాభారతి నిర్మాణం జరుగుతుందన్నారు. సులభతరమైన పాలన కోసం మున్సిపల్ భవనం నిర్మించామని, ఐటీ హబ్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రజలకు సులభతరమైన సేవలందించేందుకు నూతన మున్సిపల్ భవనాన్ని నిర్మించామన్నారు. చివరి మజిలీ ఘనంగా జరిగేలా హైదరాబాద్ తరహాలో వైకుంఠధామాలు నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు సత్యప్రకాశ్, సుజిత్ సింగ్ ఠాకూర్, గాండ్ల లింగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



ప్రశంసాపత్రం అందిస్తున్న అధికారులు

నిజామాబాద్ అర్బన్ : జిల్లా కేంద్రంలో మంగళవారం పోలీస్‌లైన్‌లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌లో అల్ ఇండియా క్విజ్ ఆన్ ఫైనాన్షియర్ లిటరసీలో భాగంగా జిల్లాస్థాయి క్విజ్ పోటీని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్‌బీఐ అధికారి ప్రసాద్ హాజరై మాట్లాడారు. మండలస్థాయి విజేతలుగా నిలిచిన 19 పాఠశాలలకు చెందిన 38 మంది విద్యార్థులు జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో ప్రథమ బహుమతి టీఎస్ఎంఎస్, ఆర్మూర్ విద్యార్థులు వేదశ్రీ సయ్యద్ అహ్మద్, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ హైస్కూల్, కమ్మర్‌పల్లి విద్యార్థులు ఆర్ అక్షిత, కె గణేశ్, తృతీయ బహుమతి జిల్లా పరిషత్ హైస్కూల్ మాక్లూర్ విద్యార్థులు జె హరిత, వి ఆకాంక్ష అందుకున్నారు.

వసతి గృహాల సందర్శన

జక్రాన్‌పల్లి : మండలంలోని తొర్లికొండలో షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహాన్ని మంగళవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శశికళ సందర్శించారు .వసతి గృహంలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, వెడ్డింగ్ మెటీరియల్, భోజన సామగ్రిని పంపిణీ చేశారు. ఆర్మూర్ లోని షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని ఆమె సందర్శించి విద్యార్థులకు మెటీరియల్‌ను అందజేశారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని నియోజకవర్గాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. – సాక్షి నెట్‌వర్క్



ధర్పల్లిలో దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు



మోపాల్ మండలంలోని సిర్‌పూర్‌లో..



జిల్లా పరిషత్‌లో..



తెలంగాణ యూనివర్సిటీలో..



నగరంలోని నాందేవ్‌వాడలో..



నగరంలోని సీపీఐ కార్యాలయంలో..

గ్రామ దేవతలకు బండారు



నిజామాబాద్ సిటీ : ఈనెల 9న నగరంలో జరుగనున్న ఊర పండుగకు ముందు గ్రామ దేవతలకు వేసే బండారు పోసే కార్యక్రమం మంగళవారం జరిగింది. నగరంలోని గాజుల్‌పేట్ వివేకానంద్ చౌరస్తాలో, పాత పిక్చర్ ప్యాలెస్ వద్ద, పోచమ్మగల్లి వీక్లీమార్కెట్‌లో, ఎల్లమ్మగుట్ట చౌరస్తా, వినాయక్‌నగర్‌లో ఆయా ప్రాంతాలకు చెందిన కులపెద్దలు గ్రామ దేవతలకు బండారు పోశారు. ఈ కార్యక్రమంలో సర్వసమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



ఖలీల్‌వాడి : పెన్షనర్లకు పీఆర్సీ కమిటీని నియమించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్– రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్ మాట్లాడుతూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను పటిష్టపర్చి నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రుల్లో అనుమతించాలనప్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు ప్రసాద్ రావు, ముట్టరం నరసింహాస్వామి, డివిజన్ కార్యదర్శి అందే సాయిలు, కోశాధికారి రాధా కిషన్, జిల్లా నాయకులు ప్రసాద్, రాజేందర్ తదితరులున్నారు.

విద్యారంగ సమస్యలు..



నిజామాబాద్ అర్బన్ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడించారు. పరిపాలన విభాగం ఏవోకు వినతిపత్రం అందించారు. అనంతరం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దామ సునీల్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ. 5,300 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏబీవీపీ ఇందూరు విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, తెయూ వైస్ ప్రెసిడెంట్ సాయి కృష్ణ, జిల్లా కన్వీనర్ ప్రమోద్ కుమార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ బూక్య సాయికుమార్ ఉన్నారు.

పోరాట యోధుడు అల్లూరి..



నగరంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ విఠల్ రావు



కోటగల్లీలో అల్లూరి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మేయర్ నీతూకిరణ్ తదితరులు

నిజామాబాద్ సిటీ : రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నగరంలోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో మంగళవారం అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన లఘునాటిక చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులందించారు. రోటరీ క్లబ్ ఇన్‌చార్జి అధ్యక్షుడు విజయ రావు, ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమారి, డైరెక్టర్ రాజ్ కుమార్ సుబేదార్, గౌరవ అతిథి చిలక ప్రకాష్, కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ అంకిత్ అగర్వాల్, పాఠశాల విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి ఘననివాళి

నిజామాబాద్‌నాగారం : పోరాట యోధుడు అల్లూరి సీతారామ రాజు జయంతిని మంగళవారం నగరంలోని కోటగల్లీలో అల్లూరి సీతారామరాజు యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు సుదర్శన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేయర్ దండునీతూకిరణ్ హాజరై అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్‌రెడ్డి, ధర్మపురి, చింతకాలయ రాజు, ప్రియ, ఉమాకులకర్ణి, జనార్దన్, రాపెల్లి సూర్యనారాయణ, వినోద్‌కుమార్, సురేష్, తదితరులున్నారు.

అల్లూరి, కొమురయ్య, వివేకానందకు నివాళి

సిరికొండ: మండల కేంద్రంలో గల సత్యశోధక్ పాఠశాలలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి, తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి, యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. వారి చిత్ర పటాలకు ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరంలోని కోటగల్లీలో..

ఖలీల్‌వాడి: నకాసీ సేవా సంఘం ఆధ్వర్యంలో కోటగల్లిలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలువేసి నివాళుర్పించారు. సభ్యులు నాంపల్లి నవీన్, చంద్రశేఖర్, బ్రహ్మరౌతు నితీష్, శ్రీనివాస్, పోలకొండ లింబగిరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



కోటగల్లీలో నకాశ్ సంఘం ఆధ్వర్యంలో..



సత్యశోధక్ పాఠశాలలో అల్లూరి, దొడ్డి కొమురయ్య, వివేకానంద చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న టీచర్లు

కాషాయ జెండా కోసం కష్టపడతాం



కేంద్ర పథకాలను ప్రజలకు వివరిస్తున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్ : రాష్ట్రంలో కాషాయ జెండా కోసం తాను నిరంతరం పని చేస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 25వ డివిజన్ కోటగల్లిలో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంతోపాటు ఆయా గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నానని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులకు కాషాయ జెండాను చూస్తే వెన్నులో వణుకుపుడుతోందన్నారు. నరేంద్ర మోదీ 9 ఏళ్ల సుపరిపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా నాయకులు, కార్యకర్తలు పాటుపడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అవినీతి తారాస్థాయికి చేరిందని, అర్బన్‌లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు ఆశిష్, పల్సాటి గంగాధర్, కార్తీక్, అంతరెడ్డి హరీష్ రెడ్డి, ప్రసన్న, భరత్ భూషణ్, నాగోల్ల లక్ష్మీనారాయణ, వినోద్‌రెడ్డి, బంటు రాము, భాస్కర్, బద్దం కిషన్, కుమార్, ఇల్లెందుల ప్రభాకర్ తదితరులున్నారు.

ఉమ్మడి పౌరస్మృతి అత్యవసరం..



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న జాగృతి ప్రతినిధులు

నిజామాబాద్ నాగారం : ఉమ్మడి పౌర స్మృతి తక్షణమే అవసరమని జాగృతి వారపత్రిక జిల్లా ప్రముఖ్ ఇప్పకాయల సుదర్శన్ తెలిపారు. భారతదేశానికి ఉమ్మడి పౌర స్మృతి ఒకే దేశం ఒకే చట్టం ఎంతైనా అవసరం అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో జాగృతి జాతీయ సామాజిక వార పత్రిక పుస్తకాలను ఆవిష్కరించి మాట్లాడారు. అప్పుడే భారత దేశ ప్రజలందరికీ సమానత్వం సుపరిపాలన సమన్యాయ పాలన జరుగుతుందన్నారు. దీనిని ముక్తకంఠంతో దేశంలోని మేధావి వర్గం అంత కొనియాడుతున్నారని అన్నారు. స్వార్థ రాజకీయాలు వీడనాడాలని దేశ సౌభాగ్యం దేశ రక్షణ దేశ అభివృద్ధి ముఖ్యమని దేశ హితం కోరాలని సూచించారు. ఈ సమావేశంలో న్యాయవాద పరిషత్ అధ్యక్షులు బండారి కష్టానంద్, ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ గౌడ్, కోశాధికారి ప్రముఖ న్యాయవాది నారాయణ దాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కపాల్ రెడ్డి, బిట్ల రవి, బాలాజీ, వెంకన్న, నాగేష్, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను రెగ్యులరైజ్ చేయాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు దేవగంగు

సిరికొండ : అంగన్‌వాడీ ఉపాధ్యాయులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సంఘం జిల్లా అధ్యక్షురాలు దేవగంగు డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయుల మండల సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతు అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 10న బ్లాక్ డే పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరులోగా మా సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెకు దిగుతున్నట్లు తెలిపారు. రూ. 26వేల వేతనం ఇవ్వాలని, పదవీ విరమణ పొందిన వారికి రూ. 5 లక్షలు, జీతంలో సగం పింఛన్, పదవీ విరమణ పొందిన వారి కుటుంబసభ్యులకే ఉద్యోగమివ్వాలన్నారు. భాగ్యలక్ష్మి, జయంతి తదితరులున్నారు.

కాంగ్రెస్‌కు అధికారమిస్తే పింఛన్లు పెంచుతాం



జక్రాన్‌పల్లి: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్లు రూ.4వేలు అందజేస్తామని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇన్‌చార్జీ డాక్టర్ భూపతిరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం జక్రాన్‌పల్లి మండలంలోని గన్య తండాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గన్య తండా బీఆర్ఎస్ నాయకులు పీఆర్‌సింగ్, ముగ్గురు వార్డు సభ్యులు, వంద మంది కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు చి న్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు వినోద్, అభిలాష్ తదితరులున్నారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

నిజామాబాద్ అర్బన్ : జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం డీఈవో దుర్గాప్రసాద్‌కు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం వినతిపత్రమిచ్చారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,500	వెండి (కిలో)	73,700
22 క్యారెట్స్	55,777		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	240
		లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	80	100	గాజరుగడ్డ	35	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	80	120
బీరకాయ	60	80	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	18	30
బీర్నీసుకాయ	100	130	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	50	70
వంకాయ	50	70	బీట్‌రూట్	50	70
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	30	50	చామగడ్డ	35	70
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	50	70
పుదీనా	60	80	చిక్కుడుకాయ	80	100
క్యాప్సికం	50	70			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సామజవరగమన-10.50 ఎస్‌పీవై(తెలుగు)-1.30,7.30,10.30 ఈ నగరానికి ఏమైంది-4.30
స్క్రీన్-2	ఈ నగరానికి ఏమైంది -10.30,7.30 సామజవరగమన-1.20, 1030 తొలిప్రేమ(తెలుగు)-4.30
స్క్రీన్-3	తొలిప్రేమ - 10.40 ఈ నగరానికి ఏమైంది-1.35 సామజవరగమన - 4.30,7.30 సత్యప్రేమ్‌కీ కథ(హిందీ)-10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆదిపురుష్ (తెలుగు) 3డీ - 12.00 6.40 ఎస్‌పీవై(తెలుగు) - 3.45,10.25
స్క్రీన్-2	సత్యప్రేమ్‌కీ కథ (హిందీ) - 12.00, 3.10, 6.20, 9.30
స్క్రీన్-3	సామజవరగమన(తెలుగు)-1.10,7.10 మాయపేటిక(తెలుగు)-4.10 నారాయణ అండ్ కం(తెలుగు)-10.10
స్క్రీన్-4	ఇండియానా జోన్స్(ఇంగ్లీష్)- 12.40, 4.00,10.00 లవ్ యు రామ్(తెలుగు)-7.20
దేవి	ఎస్‌పీవై(తెలుగు)
నటరాజ్	సామజవరగమన
లలితామహల్	తొలిప్రేమ -11.15 ,2.15 ఈ నగరానికి ఏమైంది - 6.15 , 9.15
విజయ్	ఆది పురుష్ (తెలుగు)

6నుంచి పంచాయతీ కార్మికుల సమ్మె





ఇందల్వాయిలో అధికారికి వినతిపత్రం ఇస్తున్న కార్మికులు, సిరికొండలో..

ఇందల్వాయి : పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఈనెల 6వ తేదీ నుంచి పంచాయతీ ఉద్యోగ, కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె చేయనున్నట్లు పంచాయతీ కార్మిక సంఘం మండల నాయకులు తెలిపారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయం, పీఎస్‌లలో మంగళవారం వినతి పత్రం అందించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.రాజేశ్ కుమార్, మండల అధ్యక్షుడు మాదరి గంగారాం కార్మికులు ఉన్నారు.

సిరికొండ : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్, ఐఎఫ్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసు డిమాండ్ చేశారు. ఈ నెల 6 నుండి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు గంగారం, బాలయ్య, రాజన్న, పద్మ, భూమేష్ పాల్గొన్నారు.